# కథా వారధి

(అనువాద కథలు)

నిఖిలేశ్వర్

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1 | తుపాకి | 7 |
| 2 | ఆగిపోయిన గుండె | 11 |
| 3 | అద్దె ఎంత? | 18 |
| 4 | నీటి చుక్క | 25 |
| 5 | వినాయక చవితి | 32 |
| 6 | ఇనెమ్ | 38 |
| 7 | హంతకుడు | 43 |
| 8 | దిష్టిబొమ్మ | 49 |
| 9 | హిమజ్వాల | 54 |
| 10 | కొండ ప్రాంతం | 60 |
| 11 | ప్రతీకారం | 66 |
| 12 | మేకపిల్ల | 72 |
| 13 | ఎందుకోసం? | 79 |
| 14 | నా మహిమ | 85 |
| 15 | తెరిచెయ్ | 87 |
| 16 | సముద్రం | 91 |
| 17 | మత్తుగా తాగితే? | 97 |

ఉరుగ్వే కథ

# తుపాకి

**హోరాస్యోకిరోగా**

ఎండాకాలపు రోజులు. మిసియోనిస్ ప్రాంతమంతా ఆరోజు మండిపోతున్నా వాతావరణం ప్రశాంతంగానే ఉంది.

''అబ్బాయ్! జాగ్రత్తసుమా'' కొడుకుని అతిజాగ్రత్తగా చూసుకునే ఆ తండ్రి మాటలు కొడుక్కి వెంటనే అర్థమైపోయాయి. అతని సలహా తలకెక్కిపోయింది.

''అలాగే నాన్నా!'' అంటూ పిల్లవాడు జేబులో తుపాకి గుండ్లు నింపుతున్నాడు. తుపాకిని లేవనెత్తి బయలుదేరబోతున్నాడు.

''మధ్యాహ్నం భోజన సమయానికి తిరిగి వచ్చేస్తావ్‌గా?''

''అలాగే నాన్నా!'' తుపాకిని జాగ్రత్తగా పట్టుకుంటూ పిల్లవాడు చిరునవ్వుతో ముందుకువచ్చాడు. తండ్రి నుదుటిపై ముద్దుపెట్టి బయటికి నడచి వెళ్లిపోయాడు.

తండ్రి స్నేహంగా కొడుకు వెడుతున్నవైపే కాసేపు చూశాడు. తిరిగి తన పనిలో మునిగిపోయాడు.

తన కొడుకు బాల్యంనుంచే ప్రమాదాల నుంచి ఎలా రక్షించుకోవాలో నేర్చుకున్నాడు. తుపాకి బాగానే పేల్చగలడు. ఎలాంటి జంతువునైనా వేటాడగలడు. వయస్సులో చిన్నవాడే. తుపాకంత ఉంటాడా అని అనుమానం. పదమూడేండ్ల ప్రాయంలో కూడా ఆ కుర్రవాడు నీలిరంగు కళ్ళతో అమాయకంగా, నవ్వినప్పుడల్లా మరీ చిన్నవాడిలా ఉంటాడు – అనే విషయం తండ్రికి బాగా తెలుసు.

వేటగాడికి ఉండవలసిన ధైర్య సాహసాలు తన కొడుక్కి అంతగా లేకపోవచ్చు. కాని వాడు అడవిలో ఆ కాక్టస్ పొదల వెంబడే నడచివెడతాడు. ఊబి పక్కనుంచే పావురాల కోసం వెతుకుతూ పోతాడు. కొంగల జంటకోసం పొంచి చూస్తాడు. వాడి